# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

## యేసు జననము



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot

దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాదము చేసినవారు: పూసల రాజు

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2012 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు
మరియు అనుకరించుటకు హక్కు కలదు.

చాలాకాలం క్రితం, దేవుడు గాబ్రియేలు
అను దేవదూతను యూదా యువతి
కన్య అయిన మరియ యొద్దకు
పంపిను.



అతడు ఆమెతో చెప్పెను. నీకు ఒక కుమారుడిని కందువు ఆయనను యేసు అని పేరుపెట్టుము. ఆయన సర్వోన్నతుని కుమారుడుగా పిలవబడును.

అతడు ఎల్లప్పుడు రాజ్యమేలును.”



“ఇది ఎలా సాధ్యము?” అని ఆశ్చర్యముతో ఆ స్త్రీ అడిగెను. “నేను ఏ పురుషునితో కలువలేదు.” ఆ శిశువు దేవుని యొద్ద నుండి వచ్చునని దూత మరియతో అనెను. మానవ తండ్రి ఆయనకు లేకుండెను.



అప్పుడు ఆ దూత మరియతో ఇట్లనెను. ఆమె దాయదు ఎలీసబెతు వృద్ధాప్యములో ఒక బిడ్డను కలిగి ఉన్నది. ఇది కూడా ఒక అద్భుతము. త్వరితముగా మరియ ఎలీసబెతును సందర్శించెను. వారిద్దరు కలసి దేవునిని స్తుతించిరి.



యేసెపుఅనెడి ఒకనికి వివాహము

చేసుకొనుటకు మరియ

ప్రధానముచేయబడెను.

మరియకు ఒక బిడ్డ

పుట్టబోతుంనాడు

అని తెలుసుకొని

యేసేపు భహు

విచారముతొ

ఉండెను.



ఆయన ఆ పుట్టబోవు
బిడ్డకు వేరొక మనిషిని
తండ్రి అనుకొనెను.



స్వప్నమందు, దేవుని దూత యేసేపుకు ఆ పుట్టబోవు బిడ్డదేవుని కుమారుడు అనిచెప్పి మరియ యేసును చూసుకొనుటకు సహాముచేయమని చెప్పెను.



యేసేపు నమ్మి దేవునికి
విదేయుడైవుండెను.



అతను అతని దేశము యొక్క ధర్మశాస్త్రమునకు విదేయుడై
కొత్త ధర్మశాస్త్రనిబంధన
ప్రకారము ఆయన మరియ
తమ సొంత



పట్టణమైన

బెత్లేహేముకు పన్నులు చెలించుటకు వెళ్ళిను.


మరియ ప్రశవదినములు
నిండెనుగాని యెసేపుకు
ఎక్కడ స్థలము
దొరకకుండెను.
అన్ని సత్రములు
నిండి ఉండెను.

చివరికి యేసేపు ఒక పశువులశాలను కనుగొనెను.

అక్కడ, యేసు శిశువు జన్మించెను.



ఆయన తల్లి అతనిని పశువుల తొట్టిలో పరుండబెట్టును.
అది జంతువులకు సాదారణముగా
అహారము పెట్టే
స్థలము.




దగ్గరలో, కొందరు గొఱ్ఱెలకాపరులు నిద్రిస్తూఉన్న తమ
మందనుకాసుకొనేవారికి
దేవుని యొక్క దూత
ప్రత్యక్షమై
ఈ గొప్ప
శుభవార్తను
తెలిపెను.


దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు
పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు.
ఆ శిశువు తొట్టిలో
పండుకొనియుండుట
మీరు చూచెదరు.


వెటనే పరలోక సైన్య సమూహము ఆ దూతతో కూడనుండి
సర్వోన్నతమైన స్థలములలో దేవునికి
మహిమయు ఆయన
కిష్టులైన
మనుష్యులకు ...

... భూమిమీద సమాధానమును కలుగునుగాక

అని దేవునిక స్తోత్రము చేయుచుండెను.



గొఱ్ఱెలకాపరులు వేగిరపడి ఆ స్థలమునకు వెళ్ళి. శిశువుని చూచినతరువాత వారు ఈ శిశువునుగూర్చి దేవదతలు తమతో చెప్పబడిన యేసునుగూర్చి ప్రతీఒక్కరికి ప్రచురము చేసిరి.





నలబైరోజులతరువాత యేసేపు
మరియు మరియ యేసుని
ఎరూషలేములోని
మందిరమునకు
తీసుకొని వచ్చెను.



అక్కడ సిమెయెను అనబడె

ఒక వ్యక్తి శిశువునిబట్టి

దేవునిని స్తుతించెను

అప్పుడె వృద్ధురాలైన

అన్నా మరొక దేవుని

సేవకురాలు దేవునికి

కృతజ్ఞతాస్తుతులు

చెలించెను.



యేసు దేవుని యొక్క కమారుడని
వారిఇద్దరికి తెలిసెను, ఆయన
వాగ్ధానము రక్షకుడు
కొత్తగా పుట్టిన
శిశువును
దేవునికి ...



... సమర్పించుకొనేటప్పుడు

పేద ప్రజలు తప్పని

సరిగా బలి అర్పించాలని

దేవుని దర్మశాస్త్రము

చెప్పెను.



ఆ ప్రకారము యేసేపు రెండు
పక్షులను బలిగా అర్పించెను.


కొంత సమయము తరువాత, ఒక ప్రత్యేకమైన నక్షత్రము
జ్ఞానులను తూర్పు దేశమునుండి ఎరూషలేమునకు నడిపించెను.



యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడ ఉన్నాడు అని?

వారు అడిగెను. “మేము ఆయనను పూజించవచ్చితిమి.”

ఆ జ్ఞానులను గూర్చి రాజైన హేరోదు విని కలవరపడెను.
ఆ యేసును మీరు కనుగొనిన ఎడల మాకును చెప్పుమని వారిని అడిగెను.



నేను వచ్చి ఆయనను
పూజించుదునని హేరోదు
చెప్పెను కాని. కాని
ఆయన అబద్దము చెప్పెను.
ఎందుకనగా హేరోదు
యేసును చంపాలనుకున్నాడు.



ఆ చిన్న శిశువుతో యేసేపు
మరియు మరియ కచ్చితముగా
ఏ గృహమునందు ఉన్నారో
అచ్చటకు ఆ జ్ఞానులను
ఆ నక్షిత్రము
నడిపించెను.



ఆరాదనతో మోకరించి

ఆ జ్ఞానులు యేసునకు

బహుమతులుగా బంగారమును

బోళమును

అర్పించెను.



దేవుడు ఆ జ్ఞాలను రహశ్యముగా
తిరిగి వెళ్ళమని హెచ్చరించెను.
హేరోదు కోపోద్రిక్తైయ్యెను.
యేసును చంపుటకు



సంకల్పించుకొనెను.

ఆ చెడ్డ పరిపాలకుడు
బెత్లేహేములోని
మగపిల్లలందరిని
చంపించెను.





కాని హేరోదు దేవుని
యొక్క కుమారుడుకి ఏ
హానిచేయలేకపోయెను!

దేవుడు కలలో
హెచ్చరించినదానినిబట్టి
యేసేపు మరియను
మరియు యేసును
ఐగుప్తులో భద్రపరిచెను.



హేరోదు మరణించిన
తరువాత యేసేపు మరియను మరియు
యేసును ఐగుప్తు నుండి వెనకకు తీసుకు వచ్చెను.



గలలీయ
సముద్రము దగ్గర నజరేతు
అను చిన్న పట్టణములో వారు నివసించెను.

# యేసు జననము

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు గ్రంధము,

దీనిలో కనబడుతుంది

మత్తయి 1-2; లూకా 1-2

“మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది.”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు.

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగయుగముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు మరలా
సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను
క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదెదను, ఒక రోజున
నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ బిడ్డగా జీవించుటకును
మరియు నీకు లోబడుటకును నాకు సహాయము చేయుము.

ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకును మరియు
నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16